www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం | 08 | జూలై | 2026 | పేజీలు: 08

# సర్ వేగవంతంగా పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణంలోని 74, 78, 79, 80, 81, 82, 83, 84, 85, 86, 119, 120, 121, 122 బూత్‌లలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని మంగళవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రత్యక్షంగా బూత్లు సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ ..మిగతా 2లో

# ప్రత్యామ్నాయ పంటల సాగు మేలు



## కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి అవసరం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించేలా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. మంగళవారం ఆయన కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులతో యూరియా, విత్తనాలు, రైతు నమోదు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే పరిస్థితులు ఉన్నందున రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా కంది, జొన్న, పొద్దుతిరుగుడు, నువ్వులు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా ప్రోత్సహిం చాలని కలెక్టర్ తెలిపారు. నేల స్వభావం, మార్కెట్ డిమాండ్‌ను పరిశీలించి రైతులు పంటలను ఎంపిక చేసుకునేలా సూచనలు ఇవ్వాలన్నారు. కంది పంటకు కనీస మద్దతు ధర ఉన్నందున రైతులు అధికంగా సాగు చేసేలా ప్రోత్సహించాలని, ఉత్పత్తి ఎక్కువగా వచ్చిన సందర్భంలో మార్కెటింగ్ సదుపాయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉద్యానవన పంటల వైపు వెళ్లే రైతులను కూడా ప్రోత్సహించాలని, ఆయిల్ ఫామ్ వంటి పంటల సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ రకాల విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, రైతుల అవసరాలకు ..మిగతా 2లో

# సాగు మేరకు యూరియా

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### తంగళ్లపల్లి మండలం జిల్లెలలోని పీఏసీఎస్, గ్రోమోర్ కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ తనిఖీ



**రాజన్న సిరిసిల్ల, అక్షిత బ్యూరో :** ఫర్టిలైజర్ యాప్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం జిల్లెలలోని గ్రోమోర్, నేరేళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో ఎంత యూరియా ఉంది? ఎంత వచ్చింది? ఫర్టిలైజర్ యాప్ ద్వారా రైతులు బుకింగ్ ..మిగతా 2లో


# ఆసుపత్రులకు జీవనాడి ఆశలు

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్ ,అక్షిత న్యూస్ :** ఆసుపత్రులకు ఆశా కార్యకర్తలే నిజమైన జీవనాడి అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో ఆశా కార్యకర్తల కోసం నిర్మించిన విశ్రాంతి నిలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. తన ఎస్డీఎఫ్ మరియు ముడా నిధులు రూ.30 లక్షల వ్యయంతో ఈ విశ్రాంతి నిలయం నిర్మించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి తల్లి గర్భం దాల్చిన క్షణం నుండి ..మిగతా 2లో





# నాణ్యమైన వైద్య సేవలు

## పీహెచ్సీలు, యూపీహెచ్సీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ..మిగతా 2లో

# సర్ వేగవంతంగా పూర్తి చేయాలి



**మొదటి పేజీ తరువాయి...**

సందర్భంగా ప్రతి బూత్‌లో నమోదవుతున్న దరఖాస్తులు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, అర్హులైన ఓటర్ల నమోదు, అవసరమైన ధ్రువపత్రాల పరిశీలన, ప్రజలకు అందుతున్న సేవలపై ఎమ్మెల్యే సమగ్రంగా ఆరా తీశారు.కార్యక్రమం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోపు పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

అనంతరం బూత్ లెవెల్ అధికారుల (బిఎల్ఓలు)తో మాట్లాడిన ఎమ్మెల్యే, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి అర్హుడైన ఓటరుకు న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ ఎవరూ ఇబ్బందులు పడకుండా సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా బిఎల్ఏలు కూడా పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తూ ప్రజలకు అవసర సహాయ సహకారాలు అందించాలని, ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతం కావడానికి అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా అత్యంత కీలకమని, ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా అధికారులు, బిఎల్ఓలు, బిఎల్ఏలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, బిఎల్ఓలు, బిఎల్ఏలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సాగు మేరకు యూరియా



**మొదటి పేజీ తరువాయి...**

చేసుకున్న వివరాలు మొబైల్, రిజిస్టర్ లో పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో యూరియా నిల్వలను తనిఖీ చేశారు.

పీఏసీఎస్ లో రైతులు యూరియా తీసుకువెళ్లేందుకు రాగా, వారితో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఎక్కడి నుంచి వచ్చారు? ఎన్ని ఎకరాల భూమి ఉంది? ఏ ఏ పంటలు సాగు చేస్తున్నారు? ఫర్టిలైజర్ యాప్ వినియోగిస్తున్నారా? సేవలు ఎలా ఉన్నాయో వారిని అడిగి తెలుసుకున్నారు. క్యూలో నిలబడే ఇబ్బందులు దూరం అయ్యాయని, ఎప్పుడైనా తమకు నచ్చిన షాప్ లో తీసుకునే అవకాశం ఉందని రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైతుల కోసం ప్రభుత్వం రూపొందించిన ఫర్టిలైజర్ యాప్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. రైతులు తమకు నచ్చిన, అందుబాటులో ఉన్న షాప్ నుంచి యూరియా కొనుగోలు చేయవచ్చని స్పష్టం చేశారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ ఇతర పంటల వైపు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

పరిశీలనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, వ్యవసాయ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలు

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. జిల్లాలోని 31 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్సీలు), 4 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (యూపీహెచ్సీలు)లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పీహెచ్సీ, యూపీహెచ్సీ వైద్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా





ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. తాగునీటి వసతి, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, విద్యుత్ వైరింగ్, లైటింగ్, ఫ్యాన్లు తదితర అవసరమైన మరమ్మతుల కోసం అంచనా ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అన్ని విధాలుగా బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ పురోగతిని సమీక్షించిన కలెక్టర్, లక్ష్య సాధనలో వెనుకబడిన ప్రాంతాల్లో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, ప్రజల్లో అవగాహన పెంపొందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ వ్యాక్సిన్ అందేలా చర్యలు తీసుకుని వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, చికున్‌గున్యా, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ శశాంక్, పీహెచ్సీ, యూపీహెచ్సీ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగు మేలు

**మొదటి పేజీ తరువాయి...**

అనుగుణంగా సరిపడా విత్తనాల నిల్వలు ఉండేలా చూడాలని ఆదేశించారు.వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించాలన్నారు.

నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని ప్రాంతాల్లో యూరియా అందుబాటులో ఉందని, రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. కౌలు రైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సాగు చేయని వ్యక్తులు యూరియా బుక్ చేసుకుని అక్రమంగా విక్రయించకుండా పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.



ప్రతి కేంద్రంలో యూరియా, డీఏపీ తదితర ఎరువుల నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలని, ఆగస్టు 5వ తేదీలోగా కనీసం 75 శాతం నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు ప్రతిరోజూ రైతు వేదికల్లో అందుబాటులో ఉండాలని, విత్తనాలు, ఎరువుల నిల్వలు, సరఫరా సమయాల వివరాలను స్పష్టంగా ప్రదర్శించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతు వేదికలను పరిశుభ్రంగా ఉంచి, రైతులకు అవసరమైన సమాచారం ఎప్పటికప్పుడు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆసుపత్రులకు జీవనాడి ఆశలు

**మొదటి పేజీ తరువాయి...**

శిశువు సురక్షితంగా ఇంటికి చేరే వరకు ఆశా కార్యకర్తలు ఎంతో బాధ్యతతో తమ సేవలు అందిస్తారని అన్నారు. తమకు కేటాయించిన గ్రామం లేదా వార్డులోని ప్రజలతో ఆత్మీయంగా మమేకమై మానవతా దృక్పథంతో పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బంది కొంతమంది ఆశా కార్యకర్తలను ఆసుపత్రిలో ఉండనీయకుండా అగౌరవపరిచిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. వారు చేస్తున్న సేవలకు తగిన గౌరవం దక్కాలని, వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు ఈ విశ్రాంతి నిలయాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆసుపత్రి సిబ్బందికి సూచనలు ఇస్తూ, ముందుగా ఆశా విశ్రాంతి నిలయాన్ని శుభ్రం చేసి తరువాత ఇతర గదులను శుభ్రం చేయాలని తెలిపారు. అలాగే



ఆశా నిలయం ముందు ఎల్లప్పుడూ ఒకరు సెక్యూరిటీ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. మంచి కార్యక్రమాలు చేపట్టేవారిని సమాజం గౌరవించాలని, తప్పు జరిగితే ఎదిరించే ధైర్యం కూడా కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఆసుపత్రి అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, రోగులతో పాటు వచ్చే వారి కోసం కూడా ప్రత్యేక విశ్రాంతి గది ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఆశా కార్యకర్తల జీతాల పెంపు విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన నవజాత శిశువుల తల్లులకు ఈ సందర్భంగా యెన్నం హెల్త్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ సామ్యూల్,బెజ్జగం రాఘవేందర్, సాదుల్లా కార్పొరేటర్లు సల్మాన్, తాహెర్, విట్టల్ రెడ్డి, షబ్బీర్ , కిషన్ నాయక్, సతీష్, అవేజ్, నాయకులు అబ్దుల్ హక్, బాను తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్ల కోసం కాళేశ్వరం జోలికొస్తే ఊరుకోం

### ఆలయాన్ని అపవిత్రం చేస్తున్న దుద్దిళ్ల దంపతులు

### పుష్కరాల కిట్టు ఎలా పంచుతారో జవాబు చెప్పాలే

### సుప్రీంకోర్టు తీర్పు సాకుతో అవినీతికి పాల్పడుతున్నారు

### కాళేశ్వరానికి మచ్చపడితే భావితరాల భవిష్యత్ నాశనమే

### ప్రజలు చైతన్యవంతులై గళం విప్పే వరకు వాళ్ళు అవినీతి ఆపరు

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** దేవుళ్లను పూజించే సామాజిక వర్గంలో జన్మించిన దుద్దిళ్ల దంపతులు దక్షణకాశీగా పేరుగాంచిన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని అపవిత్రం చేస్తున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు.

మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనీ భీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కాటారం మండలం ధన్వాడ గ్రామంలో జరిగిన ఎల్లమ్మ గుడి ప్రారంభోత్సవం సందర్బంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చీరలు పంపిణీ చేశారని, అవి 2025పుష్కరాలకు సంబంధించినవని, అవి ఇక్కడ ఎలా పంచారని ఆయన ప్రశ్నించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వర ముక్తీశ్వర ఆలయాన్ని పూర్తిగా అవినీతిమయం చేసిన శైలజారామయ్యర్ ఈ సమాజానికి జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. 2025 పుష్కరాల్లో ఆలయం నుంచి డబ్బులు వెచ్చించి కొనుగోలు చేసిన చీరలు, ప్రసాదం ను పక్కకు పెట్టి వచ్చే ఎన్నికలకు వాడుకునే ఆలోచన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దొంగతనంగా తీసుకువచ్చిన చీరలు అందించి ఎల్లమ్మ గుడిని కూడా అపవిత్రం చేశారన్నారు..

**కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పేరుతో భారీ అవినీతి**

కాళేశ్వరం ఆలయానికి సంబంధించిన డబ్బులతో ఏమేమి ఖర్చు చేశారని ఇన్ఫఫర్మేషన్ యాక్ట్‌లో తానే స్వయంగా అడిగితే సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం ఏమీ చెప్పవద్దని సమాధానం ఇచ్చారని అన్నారు.ఆలయానికి సంబంధించిన భూములు,డబ్బులు, నగలు, బంగారంలాంటి వివరాలు ఇవ్వవద్దని సుప్రీంకోర్టు తీర్పు ఉందే కానీ ఖర్చులను చెప్పవద్దని ఎక్కడా లేదని ఆయన వివరించారు.సుప్రీంకోర్టు తీర్పును అడ్డుపెట్టుకుని దుద్దిళ్ల కుటుంబం అవినీతి బయటపడకుండా ప్రతి పండుగకు కోట్లు దోచుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

మంథని మట్టిలో పుట్టిన బిడ్డగా ఈ ప్రాంతంను ముద్దాడిన బిడ్డగా ఆలయం అపవిత్రమైతే యావత్తు తెలంగాణకు మచ్చ వచ్చినట్లేనని భయంతో స్పందిస్తున్నట్లు చెప్పారు.

**స్థానిక పురోహితులకు అన్యాయం**

కాళేశ్వరంలో జరిగే పుష్కరాలకు ఇతర ప్రాంతాల నుంచి లక్షలు వెచ్చించి యూపీ నుంచి గంగాహారతి ఇచ్చేందుకు పురోహితులను పిలిపించారని, ఇక్కడ పురోహితులు లేరా అన్ని ఆయన ప్రశ్నించారు. మంత్రపురిగా పేరుగాంచిన మంథనిలో వేదపండితులను వదిలి వేరే ప్రాంతం నుంచి తీసుకురావడం కమీషన్‌ల కోసమేనని ఆయన విమర్శించారు. ఇక్కడి పురోహితలు, వేదపండితులకు గంగాహారతి రాదా మంత్రాలు రావా అంత నైపుణ్యత లేదా అని మంథని ఎమ్మెల్యేను నిలదీయాలన్నారు. ప్రజల్లో చైతన్యం వచ్చి గళం ఎప్పటి వరకు విప్పరో అప్పటి వరకు అవినీతి ఇలాగే కొనసాగుతుందన్నారు.



**కాళేశ్వరంలో జరుగుతన్న అవినీతిపై ప్రశ్నించాలి**

కాళేశ్వర ఆలయానికి మచ్చపడితే బావితరాలకు భవిష్యత్ నాశనం అవుతుందని ప్రతి ఒక్కరు గమనించాల్సిన అవసరం ఉందన్నారు.పుష్కరాలు సమీపిస్తున్న క్రమంలో అద్భుతంగా ఉన్న ఆలయాన్ని కూల్చివేస్తామంటున్నాడని, ముఖ్యమంత్రి పైసలు లేవని చెబుతున్నాడని ఇందులో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ఓటుకు ఐదు వేలు ఇస్తామనే సంకల్పలంతో దుద్దిళ్ల కుటుంబం ఎక్కడ పడితే అక్కడ దోపిడికి పాల్పడుతున్నారని, ఎక్కడ దోపిడి చేసినా ఫర్వాలేదు కానీ పవిత్రమైన ఆలయాన్ని అపవిత్రం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. త్రివేణి సంగమంగా దక్షణకాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో జరుగుతున్న అవినీతిని ఆపడం అందరి బాధ్యతగా గుర్తించాలని,దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఆయన బార్య టూరిస్టులని,ఈ ప్రాంతలో వారికి ఎవరితో సంబంధం లేదని,ఎన్నికల సమయంలో వచ్చి ప్రజలను మోసం చేసి గెలిచి పోతున్నారే కానీ ఈ ప్రాంతంపై ఇక్కడ ప్రజలపై ఎలాంటి ప్రేమ, తపన లేదన్నారు.ఇప్పటికైనా ప్రజలు గొప్పగా ఆలోచన చేయాలని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో జరుగుతన్న అవినీతిపై ప్రశ్నించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కటకం జనార్ధన్,లింగంపల్లి శ్రీనివాసరావు, జోడు శ్రీనివాస్, మార్క రాము గౌడ్, కుంభం రాఘవ రెడ్డి, గోనె శ్రీనివాస్ రావు, శ్రీపతి బాపు, ఆన్కరి ప్రకాష్,కేదారి గీతా, మోతె రాజు, బొంతల సతీష్, కట్ల పూర్ణ చందర్, వాసాల స్వప్న, జ్యోతుల మంజుల వెంకన్న, రత్నం సుమంజలి అవినాష్, తిరుతమ్మ, హరీష్ రెడ్డి,లక్ష్మీ చౌదరి, ధర్మమ్ సింగ్, ప్రభాకర్,రమణ ,అనిల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, అలీం, కిరణ్, జైపాల్, రాజేందర్, గురిజాల శ్రీనివాస్, జక్కం రవి, బద్దీ సమ్మయ్య, పిల్లి వేణు, శేఖర్, కాటం రాజేష్, అభిలాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## దుబ్బచర్ల ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మాదిగల దైవం మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ స్వగ్రామంలో ఆయన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉపకులందరూ ఉమ్మడిగా కలిసికట్టుగా ఉంటే మనం ఏమైనా సాధించగలుగుతామని యువకులకు సూచనలు చేశారు ఇవాళ అన్ని పార్టీలలో ఉన్న సరే ఎమ్మార్పీఎస్ మన జాతిని తలెత్తుకునేలా చేసింది నేను మాదిగనే చెప్పే స్థాయికి తీసుకువచ్చిన నాయకులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు మధు జండా ఆవిష్కరణ కార్యక్రమాలు ప్రతి గ్రామంలో చేయాలని ప్రతి సంవత్సరం విజయవంతంగా చేయాలని యువకులకు సూచించారు ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 ఏళ్ల తర్వాత వర్గీకరణ మందకృష్ణ సారథ్యంలో సాధ్యమైన తర్వాత ఆ ఫొలాలను మనము అనుభవించాలంటే విద్యకు దూరంగా వద్దు చదువులో వెనుకబాటు కావద్దు ఎలాంటి సమస్యలు అయినా మేము మీకు ఉన్నామని వాళ్లకు అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి వర్గీకరణ ఫొలాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎర్ర కృష్ణ మాదిగ ఎంఎస్పి మండల అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ ఎర్ర జగన్ మాదిగ ఎమ్మార్పీఎస్ యూత్ అధ్యక్షులు నడ్డి సామ్యూల్ రాజ్ నడ్డి నరసింహ పొట్ట గళ్ళ అంబేద్కర్ రాణి వార్డు సభ్యులు నడ్డి నరేష్ నడ్డి జగదీష్ నడి గోపాల్ ఎర్ర యాదగిరి ఎర్ర మనీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంపన్న రాష్ట్రమే: కేఎల్ఆర్

### ప్రపంచబ్యాంకు నివేదికపై కిచ్చెన్న హర్షం

### తెలంగాణ సహా దేశంలో 5రాష్ట్రాలు అగ్రస్థానం



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, ప్రపంచ బ్యాంకు నివేదిక ఎగువ మధ్యాదాయ ఆర్థిక వ్యవస్థలో "తెలంగాణ సంపన్న' రాష్ట్రంగా ప్రకటించటంపై మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేశంలో 5 రాష్ట్రాలు మాత్రమే అగ్రస్థానంలో నిలవగా. అట్టడుగు స్థానంలో బిహార్, యూపీ, జార్ఖండ్ నిలిచాయి. దేశ తలసరి ఆదాయం కంటే తెలంగాణ ఆదాయమే ఎక్కువగా ఉందని కేఎల్ఆర్ తెలిపారు. భారత్ తలసరి ఆదాయం రూ. 2.63 లక్షలు ఉంటే మన రాష్ట్ర ఆదాయం రూ. 5.15 లక్షలుగా ఉందని చెప్పారు.ఎగువ మధ్యాదాయ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణకు అగ్రస్థానం దక్కటం రాష్ట్ర ప్రజలకు ఇది గర్వకారణమని లక్ష్మారెడ్డి అన్నారు. ప్రపంచ బ్యాంకు నివేదికలో ఢిల్లీ, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలకు ఎగువ మధ్యాదాయ ఆర్థిక వ్యవస్థలో చోటు దక్కింది తెలిపారు.

### నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించడమే

## లక్ష్యంగా ముందుకు సాగుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### నిరుద్యోగ యువతకు నిరంతరంగా కొనసాగుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జాబ్ డ్రైవ్ ఇంటర్వ్యూ కార్యక్రమం

**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మంగళ వారం నాడు తుక్కుగూడ లో ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో ఐక్యత పాండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ డ్రైవ్ ఇంటర్వ్యూ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నిరుద్యోగ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, నైపుణ్యాలను పెంపొందించుకుని ప్రతి ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించా రు. యువతకు ఉపాధి కల్పించడం, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడం లక్ష్యంగా ఇలాంటి జాబ్ డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.



"యువతకు ఉద్యోగం కుటుంబానికి భరోసా సమాజానికి అభివృద్ధి" అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల 13 మంది నిరుద్యోగ యువత పాల్గొని ఇంటర్వ్యూలకు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు వీర,శ్రీనివాస్,ఐక్యత పౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్,ఇంటర్వ్యూ కు హాజరైన నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కి సీనియర్ జర్నలిస్ట్ శ్రీకాంత్ మూడు రంగుల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేఎల్ఆర్



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, తుక్కుగూడ కార్యాలయంలో కిచ్చెన్నతో పలువురు భేటీ పేద రోగులకు ఆపన్నహస్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో నేదునూరు సహా పలు గ్రామాల ప్రజలకు సీఎంర్ఫ్ చెక్కులను అందజేశారు. నాగారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ కు మూడు రంగుల కండువా కప్పి పార్టీకి ఆహ్వానించారు కేఎల్ఆర్ బడంగ్ పేట, అల్మాస్ గూడ సహా పలు ప్రాంతాల్లోని కాలనీల సమస్యలు పరిష్కరించాలని సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో కిచ్చెన్నగారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... కాలనీల్లో సమస్యల పరిష్కరం కోసం రూ.30కోట్లు ప్రభుత్వ నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా పలువురు నాయకులు, పలు సంఘాల నేతలు కేఎల్ఆర్ కలిశారు. వివిధ సమస్యలపై చర్చించారు. ఈ యొక్క కార్యక్రమంలో.. నాగారం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ మాజీ అధ్యక్షులు కావలి దశరథ నందు పల్లి గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ వత్తుల నారాయణ. సీనియర్ జర్నలిస్ట్ వై యాదగిరి తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నగర అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** మహబూబ్ నగర్ నగర అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని మైత్రి నగర్‌లో ముడా నిధులు రూ.15 లక్షలతో నిర్మించనున్న మైత్రి యూత్ అసోసియేషన్ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహబూబ్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే యువత చురుకైన భాగస్వామ్యం అవసరమని స్పష్టం చేశారు. సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడంలో యువత ముందుండాలని, వారి శక్తిని సరైన దిశలో వినియోగిస్తే నగరం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వం యువత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇలాంటి యూత్ అసోసియేషన్ భవనాలు యువతకు ఉపయోగకరంగా మారతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, కార్పొరేటర్ల పాండురంగారెడ్డి, రమేష్ బాబు , ఎస్ .శేఖర్, మైత్రి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ శ్రీనివాసులు, కార్యదర్శి మైత్రి యాదయ్య, నాయకులు ప్రశాంత్, అబ్దుల్ హక్, కృష్ణ కుమార్ రెడ్డి , తుప్పలి ఆంజనేయులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ నగరంలోని మెట్టుగడ్డ ప్రాంతంలో ఉన్న సీనియర్ సిటిజన్స్ ఫోరం కార్యాలయంలో నిర్వహించిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆర్టీసీ ఉద్యోగులుగా సేవలందించిన కాలంలో ప్రజల ప్రయాణ సౌకర్యాల కోసం మీరు చేసిన కృషి అపారమని కొనియాడారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా విధి నిర్వహణలో మీరు చూపిన నిబద్ధత, కర్తవ్యనిష్ఠ ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలో మీరు గడిపిన అనుభవం, ప్రస్తుతం సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, ముఖ్యంగా మహబూబ్ నగర్ అభివృద్ధి దిశగా మీ సూచనలు, ఆలోచనలు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ ఫోరం కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి నెలలో ఒక రోజు ఫోరం కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలు ఎక్కువగా ఉంటాయని, అందుకే వారికి సమీపంలోనే వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం అవసరమని పేర్కొన్నారు. అలాగే, అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ (జవీ=ఖీ) ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అవసరమైన వారికి తక్షణ సహాయం అందేలా అధికారులతో సమన్వయం చేస్తానని హామీ ఇచ్చారు.విశ్రాంత ఉద్యోగులకు ప్రస్తుతం అందుతున్న పెన్షన్ చాలా తక్కువగా ఉందని, వారి జీవన వ్యయాలను దృష్టిలో ఉంచుకుని పెన్షన్ పెంపు అవసరం ఉందని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా సేకరించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. మీరు ప్రభుత్వానికి సేవ చేసిన వారిగా, ఇప్పుడు సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు. యువతకు మీ అనుభవాన్ని పంచి, సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో పలువురు ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యేని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కార్పొరేటర్ ప్రశాంత్, సల్మాన్ , నాయకులు అబ్దుల్ హక్ , సతీష్, బాను, ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు రాజాసింహుడు, కార్యదర్శి కె.రవీందర్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ ఫోరం నాయకులు జగపతి రావు, నాగభూషణం, అంజన్న , నాంజనేయులు, పి.హేమంత్ కుమార్, ఆర్ నారాయణ, అబ్దుల్ కరీం, వహీద్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమాలకు అండగా ఎన్పీడీసీఎల్ ఉద్యోగులు

**కన్నతల్లి వృద్ధా ఆశ్రమానికి ఆర్థిక సహాయం అందజేత**




**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని ఉప్పరోని కుంట వద్ద కన్నతల్లి వృద్ధా ఆశ్రమానికి సిఎండి టీజీ ఎన్పీడీసీఎల్ వారి ఆదేశాల తో సూపరెండెంట్, డివిజన్ ఇంజనీర, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్, శంభునిపేట, సీనియర్ అకౌంటెంట్స్ ఆఫీసర్, ఏఈ శంభునిపేట వారు విచ్చేసి కన్నతల్లి వృద్ధా ఆశ్రయం నిర్వాహికులు కొండమీది రాజన్ బాబు ఇరవై వెయ్యల రూపాయల చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా ఏ,ఆనందం మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు ఉద్యోగ రంగంలో ఎన్నో ఒడిదొడకులు ఎదుర్కొంటూ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడంతోపాటు సమాజ సంక్షేమానికి తోడై టిజీ ఎన్పీడీసీఎల్ సామాజిక సేవకులకు తమ వంతు సహకారం అందించాలని దృఢ సంకల్పంతో కన్నతల్లి వృద్ధా ఆశ్రమానికి ఇరవై వెయ్యల రూపాలు సహాయం అందించడం జరిగింది అని అన్నారు

డి, ఈ,శంకేశి మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రతి రోజు కన్నతల్లి వృద్ధా ఆశ్రయంలో చేస్తున్న సేవ కార్యక్రమాలు సామాజిక మాద్యమాలలో చూస్తున్నాము మిల్స్ కాలిని పరిధిలోని అలాగే ఆత్మకూరు నుండి మహిళా లీగల్ అథారిటీ నిండి చాలా మంది వృద్ధులను చేరదీసి వారికి ఆశ్రయం కల్పించి మూడుపుటలు భోజనంతో పాటు టి టివిన్ పెట్టి వారికి నీడలా ఉంటున్న రాజన్ బాబు కన్నతల్లి అశ్రయం ఏర్పాటు చేశారు వారికి మా వంతు సహకారం అందించడం జరిగిందన్నారు. కార్యక్రమానికి పాలడుగుల చంద్రమౌళి, ఏ ఎల్ ఎం రాజశేఖర్ సిబ్బంది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తికి రాక

**వనపర్తి ఎమ్మెల్యే మేఘరెడ్డి**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తికి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి బుధవారం రానున్నట్లు శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు. ఉదయం 9:15 నిమిషాలకు వనపర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రెండు కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. ఉదయం 9:30 గంటలకు 10 కోట్లతో చేపట్టనున్న పాలిటెక్నిక్ రాజ బంగ్లా పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం రేవల్లి మండల కాంప్లెక్స్ సముదాయ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూరిగుడిసెలు ఉన్న నిరుపేదలకు 2 వ విడత ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను అందజేస్తారని తెలిపారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడెంట్ కాపీలను అందజేస్తారు. అనంతరం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతారని తెలిపారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొంటారు. ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పట్టణాధ్యక్షులు, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం, బియల్ఎలు, సింగిల్ విండో అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, జిల్లా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అనుబంధ సంఘాల నాయకులు అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా సమైక్య సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్దలు హాజరవ్వాలని పిలుపునిచ్చారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## గ్రామ గ్రామాన పండగ వాతావరణంలో
# "సర్" కార్యక్రమం నిర్వహించాలి

**నిర్లక్ష్యం చేసే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు**

**కాంగ్రెస్ అధిష్టానం ఈ కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి సారించింది**

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**




**వనపర్తి అక్షిత ప్రతినిధి :** గ్రామాల్లో పండగ వాతావరణంలో సమగ్ర ఓటరు జాబితా సవరణ సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పెబ్బేరు పట్టణం, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పెబ్బేరు మండలం, శ్రీరంగాపురం మండలం, పెబ్బేరు పట్టణానికి వనపర్తి మండలం వనపర్తి పట్టణానికి చెందిన బియల్ఎ-2 అవగాహన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ఎన్నికల పరంగా అత్యంత కీలకమైనదని, ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త దీనిని అత్యంత బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఈ కార్యక్రమం ఒక పండుగలా జరిగేలా ప్రజలను భాగస్వాములను చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవలం బియల్ఎలు మాత్రమే కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు అందరూ తారతమ్యం లేకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమగ్ర ఓటరు జాబితా సవరణకు ఇంకా కేవలం 20 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని గుర్తు చేసిన వారు, నేటి నుంచే ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి ప్రతి అర్హుడి వద్ద సర్ దరఖాస్తులు నమోదు చేయించాలని సూచించారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. ఒక్క అర్హుడి ఓటు కూడా జాబితాలో చేరకుండా మిగిలిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా గత రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. ప్రభుత్వం మనదే కదా అనే ఓవర్ కాన్ఫిడెన్స్ తో నిర్లక్ష్యం చేయకూడదని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా, సీరియస్‌గా నిర్వహిస్తోందని, ఇందులో నిర్లక్ష్యం వహించే వారికి పార్టీపరంగా క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతిపక్ష పార్టీలు దొంగ ఓట్లను నమోదు చేయించేందుకు ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయని, అలాంటి ప్రతి ప్రయత్నాన్ని అప్రమత్తంగా అడ్డుకోవాలని సూచించారు. వారికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మన ఓటును మనం కాపాడుకుంటూనే మన కుటుంబ సభ్యులు, మన గ్రామ ప్రజలు, కాంగ్రెస్ అనుకూల ఓటర్ల ఓట్లను కూడా పరిరక్షించడం ప్రతి కార్యకర్త బాధ్యత" అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి వనపర్తి జిల్లాలో సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆదర్శవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బియల్ఎ లు మున్సిపల్ చైర్మన్లు వైస్ చైర్మన్లు మార్కెట్ యార్డ్ చైర్మన్లు వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ పంచముఖ, శ్రీ రామ సాయి
# దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

**అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

**కన్నుల పండుగగా పూజా, హోమ కార్యక్రమాలు**

**వార్షికోత్సవ వేడుకలకు హాజరైన మేయర్ కోలగాని శ్రీనివాస్**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్, అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ, శ్రీ రామ సాయి దేవాలయ16వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం రోజున అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి , శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాల్లో భక్తులు అశేష సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం సందర్భంగా వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి హర్షవర్ధన్ ఆధ్వర్యంలో ఉదయం నుంచే విశేష పూజా కార్యక్రమాలు ప్రత్యేక హోమం, అభిషేకాలను. శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ దేవాలయ వార్షికోత్సవ వేడుకలకు మేయర్ కోలగాని శ్రీనివాస్ హాజరై, . ఆలయంలోని దైవ సన్నిధిలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ బాధ్యులు మేయర్ కోలగాని శ్రీనివాస్ ను సత్కరించారు. వేద పండితులు మేయర్ శ్రీనివాస్ కు ఆశీర్వచనం అందించారు. అలాగే వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ కుంట రాజేందర్, మహాత్మా నగర్ గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్ ను ఆలయ కమిటీ సన్మానించింది. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలిరావడంతో దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తులందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహ కులు తగు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని అత్యంత భక్తిపూర్వకంగా నిర్వహించారు.

ఈ వార్షికోత్సవ వేడుకలు ఆధ్యాత్మిక శోభతో విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య, గడప శేఖర్, సిరిపురం శ్రీనివాస్, సల్ల రాజయ్య, సల్ల మల్లేశం , సుధాకర్ రెడ్డి, మృత్యుంజయం, బండి కుమార్ , బొట్ల కరుణాకర్ , కొట్టాల శ్రీనివాస్ , చిందం అంజి, చిందం మనోహర్ ,మధు, కొత్తూరి శ్రీనివాస్ , సిద్దయ్య లతోపాటు మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈఎఫ్‌ల సేకరణ, డిజిటైజేషన్‌లో జాప్యం వద్దు

**బీఎల్‌ఓలకు ఆర్‌డీఓ కీలక ఆదేశాలు**

**చుంచుపల్లి తాసిల్దార్ నాగరాజు**



**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత బ్యూరో:** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా పునర్విమర్శ ఎస్ఐఆర్, కార్యక్రమంలో భాగంగా చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీలో మంగళవారం కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్‌డీఓ, ఎన్నికల నమోదు అధికారి ,ఈఆర్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలోని బూత్ లెవల్ అధికారులతో ,బీఎల్ఓలు సమావేశమైన ఆర్‌డీఓ, ఇంటింటికీ వెళ్లి ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాలు ,ఈఎఫ్‌లు సేకరణను వేగవంతం చేయాలని ఆదేశించారు. సేకరించిన ఫారాలను ఎలాంటి జాప్యం లేకుండా డిజిటైజేషన్ చేసి, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితా పునర్విమర్శలో ప్రతి బీఎల్ఓ బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో చుంచుపల్లి తహసీల్దార్ నాగరాజు, విద్యానగర్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం సహ చట్టం

**సమాచారాన్ని అడగడం పౌరుల హక్కు**

**అదనపు కలెక్టర్ మధు మోహన్**



**గద్వాల అక్షిత న్యూస్:** సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం వంటిదని, సమాచారాన్ని అడగడం పౌరుల హక్కు అని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మధుమోహన్ అన్నారు.

మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సహచట్టం జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకోసారి ఆయా శాఖల వారీగా వచ్చిన సహ చట్టం దరఖాస్తులు, వాటి పరిష్కారం, ఏ స్థాయిలో ఎన్ని పెండింగ్ లో ఉన్నాయనే తదితర అంశాల గురించి రాష్ట్ర సహ చట్టం కమిషన్ కు నివేదిక పంపించాల్సి ఉంటుందన్నారు. ఆయా శాఖల అధికారులు నిబంధనలను అనుసరించి పౌరులు అడిగే సమాచారాన్ని ఇవ్వవచ్చని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేసే కొంతమంది పౌరులు వివిధ శాఖల సమాచారాన్ని అడుగుతుంటారని, సంబంధిత అధికారులు పౌరుల హక్కులకు భంగం కలగకుండా నిర్దేశిత గడువులోగా సమాచారాన్ని ఇవ్వాల్సిందిగా ఆయన ఆదేశించారు. పౌరులకు మన బాధ్యతగా చేస్తున్న సేవలపై ప్రతి ఒక్క అధికారి ఆత్మవాలోకనం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం సమాచార హక్కు చట్టంలోని వివిధ సెక్షన్ల గురించి క్లుప్తంగా వివరించారు. అలాగే వివిధ శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారం, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ మాట్లాడారు.

ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, ఆర్థిక సెక్షన్ పర్యవేక్షకులు సరితా రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

### శిక్షణ ఫౌండేషన్ లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ కార్యక్రమం పరిశీలన



**మహబూబ్ నగర్ ,అక్షిత న్యూస్:** జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మంగళవారం మహబూబ్‌నగర్‌లోని బోయపల్లి అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలను సందర్శించి, శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమలు చేయబోతున్న ప్రీ-లిటరసీ, ప్రీ-న్యూమరసీ ఆధారిత బేసిక్ లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ కార్యక్రమాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా శిక్షణ ఫౌండేషన్ ప్రతినిధులు కార్యక్రమం వివరాలను కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా 50 అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపిక చేసి, చిన్నారుల్లో ప్రీ-లిటరసీ, ప్రీ-న్యూమరసీ, మోటార్ స్కిల్స్ అభివృద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీలకు ట్యాబ్‌లు, బ్లూటూత్ స్పీకర్లు, టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్ స్టేషనరీతో పాటు సిబ్బందికి శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న 'ప్రియదర్శిని'



పాఠ్యాంశాలకు అనుగుణంగా 'శిశు వికాసన' పేరుతో ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందించి, అందులో అవసరమైన ఆడియో కంటెంట్‌ను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతిరోజూ నిర్వహించాల్సిన బోధనా కార్యక్రమాలు యాప్‌లో ఉండటంతో, వాటి ద్వారా చిన్నారులకు సులభంగా బోధన అందించవచ్చని వివరించారు.

పాఠశాలల్లో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ మెరుగుదలకు 'ప్రేరణ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల హాజరు, తరగతి కార్యకలాపాల్లో చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు స్టార్ అవార్డులు, బ్యాడ్జ్‌లు, గ్రూప్ యాక్టివిటీలు, బాధ్యతల కేటాయింపు వంటి విధానాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే విద్యార్థుల అభ్యాస పురోగతిని అంచనా వేసేందుకు పిక్టోరియల్ ప్రోగ్రెస్ కార్డులు, తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులకు సంబంధించిన ఫౌండేషనల్ లెర్నింగ్ పుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు.

ఆశ్రేయ హస్త ట్రస్టు దాతల మద్దతు తో శిక్షణ ఫౌండేషన్ అమలు చేయబోతున్న ఈ కార్యక్రమం 2026 నుండి 2029 వరకు 3 సంవత్సరాల పాటు పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, కార్యక్రమం వల్ల పిల్లల అభ్యాసంలో మెరుగైన ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. అవసరమైన అనుమతులు మంజూరు చేస్తామని, ఒకటి లేదా రెండు నెలల తర్వాత కార్యక్రమం పురోగతిని ప్రజలకు తెలియజేసే విధంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. శిక్షణ ఫౌండేషన్ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం, ఎం.ఈ.ఓ లక్మన్ సింగ్, శిక్షణ ఫౌండేషన్ ప్రతినిధులు, కాశీనాథ్ సీనియర్ ఆపరేషన్ మేనేజర్, యాదప్ప జిల్లా మేనేజర్, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పెంబి మండలంలో ఆకస్మిక తనిఖీల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశాలు

### మారుమూల ప్రాంతాల ప్రజలకు 24 గంటల వైద్యసేవలు అందుబాటులో ఉండాలి

### వన మహోత్సవంలో విరివిగా మొక్కలు నాటాలి

### ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి





**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** మారుమూల ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటల పాటు నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం పెంబి మండలంలో ఆకస్మికంగా పర్యటించిన ఆయన ఆరోగ్య కేంద్రం, పాఠశాల, కేజీబీవీ, గ్రామపంచాయతీ కార్యాలయాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.ముందుగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఓపీ విభాగం, మందుల నిల్వ గది, ఇతర విభాగాలను పరిశీలించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని, రోజువారీ ఓపీ నమోదు, వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించి అన్ని రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. వర్షాకాలంలో కాలానుగుణ వ్యాధులు, పాముకాటు కేసులు పెరిగే అవకాశమున్నందున వైద్యులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు తాగునీరు, కూర్చునే సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. మండలంలోని ఆరోగ్య ఉపకేంద్రాల పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, వన మహోత్సవంలో భాగంగా మొక్క నాటి, వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ చదువులో ప్రతిభ కనబర్చాలని, ప్రతిరోజూ తప్పనిసరిగా పాఠశాలకు హాజరుకావాలని సూచించారు. బడికి రాని విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. మందపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, ఎన్యుమరేషన్ ఫారాల ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

అలాగే గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను తనిఖీ చేసి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులను అభినందించి, క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు.

ఈ పర్యటనలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ లక్ష్మణ్, ఎంఈఓ రామ్‌చందర్, ఎఫ్ఆర్ఓ కల్పనాదేవి, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లను సన్మానించిన మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు



**కోదాడ అక్షిత ప్రతినిధి:** ఇటీవల పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ గా దొంగరి వెంకటేశ్వర్లు నియమించడం పట్ల సోమ వారం కోదాడ రైస్ మిల్లర్స్ భవనంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంపటి మధుసూదన్ రావు ఆధ్వర్యం లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ తెలంగాణలో పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటు అయినందున కీలక పాత్ర పోషించి సమాజంలో మరింత అభివృద్ధిని కోనసాగాలని కోరారు. అదేవిధంగా పలువురు మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు శాలువా బొకేలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జయప్రకాష్ కోశాధికారి నవీన్ రెడ్డి , కోదాడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి వెంకట బ్రహ్మం , అదేవిధంగా కోదాడ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ కట్టుబడి ఉంది

### ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఇన్‌చార్జి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ శరత్ తెలిపారు.

ఖమ్మం నగరంలోని పిస్తా హౌస్ రెస్టారెంట్‌లో భోజనం చేసిన అనంతరం తన కుమార్తె అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఒక వినియోగదారుడు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం సంబంధిత రెస్టారెంట్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యత పరిశుభ్రత నిల్వ విధానాలు వంటశాల నిర్వహణ ఆహార భద్రత ప్రమాణాల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలలో భాగంగా రెండు ఆహార పదార్థాల చట్టబద్ధ నమూనాలను సేకరించి విశ్లేషణ నిమిత్తం రాష్ట్ర ఆహార ప్రయోగశాలకు పంపించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఫుడ్ సేఫ్టీ అధికారి ఈ శరత్ మాట్లాడుతూ ప్రయోగశాల నివేదికలు అందిన అనంతరం వాటిలో తేలిన ఫలితాల ఆధారంగా ఆహార భద్రత ప్రమాణాల చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలకు సురక్షితమైన నాణ్యమైన ఆహారం అందేలా జిల్లాలోని హోటళ్లు రెస్టారెంట్లు బేకరీలు స్వీట్ షాపులు ఇతర ఆహార వ్యాపార సంస్థలపై ఫుడ్ సేఫ్టీ శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తోందని తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేసి విక్రయించడంతో పాటు నాణ్యమైన ముడి పదార్థాలను మాత్రమే వినియోగించాలని ఆహార భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వినియోగదారులు ఆహారం తీసుకునే సమయంలో పరిశుభ్రత నాణ్యత విషయంలో అప్రమత్తంగా ఉండాలని నాసిరకం, కలుషితమైన లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే ఫుడ్ సేఫ్టీ శాఖ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఎటువంటి రాజీ లేకుండా ఫుడ్ సేఫ్టీ శాఖ చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ శాఖ సిబ్బంది సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాటారం సర్కిల్‌లో జోరుగా 'సిండికేట్' మద్యం దందా

**నిబంధనలు గాల్లోకి..**

**జేబులు ఖాళీ అవుతున్న వైనం! గ్రామ గ్రామానా విస్తరించిన 'బెల్ట్ షాపుల' సామ్రాజ్యం**

**ఒకే గోడౌన్ కింద రెండు వైన్స్ దుకాణాలు..**

**ఎక్సైజ్ శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని స్థానికుల ఆగ్రహం**




**అక్షిత బ్యూరో జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ పరిధిలో మద్యం మాఫియా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, మద్యం దుకాణాల నిర్వాహకులు అంతా ఒక కూటమిగా ఏర్పడి గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

తమకు ఎవరు పోటీ లేకుండా చూసుకుంటూ, వినియోగదారులను నిలువునా దోచుకుంటున్నారు. ఎక్సైజ్ అధికారుల అండదండలతోనే ఈ అక్రమ మద్యం వ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది..

**సిండికేట్ వ్యూహం.. సరిహద్దులు చెరిపేస్తూ..**

కాటారం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కేంద్రం పరిధిలో మొత్తం పదకొండు అధికారిక వైన్ షాపులు కేటాయించబడ్డాయి.

చాలా కాలం నుండి ఈ ప్రాంతంలో ఒక బడా సిండికేట్ వ్యాపారి వచ్చావిడిగా పలు గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తూ . మద్యం ఏరులై పారిస్తున్నారు దీనికి వంతుగా అతను నెలవారి మామూలను చెల్లిస్తూ వివిధ రాజకీయ పార్టీల నేతలు, ఎక్సైజ్ అధికారులు, కొందరు విలేకరులు మరియు పోలీసులను సైతం ఈ సిండికేట్ తమ గుప్పిట్లో పెట్టుకొని తను ఆడింది ఆటగా వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నాడని ఆరోపణలు వస్తున్నాయి.

**నిర్ణీత ధరలకంటే అదనపు వసూళ్లు.. బ్రాండెడ్ మద్యం మాయం**

ఈ సర్కిల్ పరిధిలోని వైన్ షాపుల నిర్వాహకులు అంతా కలిసికట్టుగా ఒకే ధరను నిర్ణయించి విక్రయాలు సాగిస్తున్నారు. ఎక్కడా ఎవరికీ తక్కువధరకు మద్యం దొరకకుండా ముందస్తు ఒప్పందాలు చేసుకున్నారు. మద్యం సీసాలపై రకాన్ని బట్టి పది రూపాయల నుండి నలభై రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

మరోవైపు వైన్స్ దుకాణాల్లో వినియోగ దారులకు నచ్చిన రకాల మద్యం లభించడం లేదు. కేవలం సిండికేట్ నిర్ణయించిన, ఎక్కువ లాభాలు వచ్చే రకాలను మాత్రమే విక్రయిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. బెల్ట్ షాపుల నిర్వాహకులు తాము చెప్పిన రకాలనే, చెప్పిన పరిమాణంలోనే కొనాలని వైన్స్ యజమానులు ఒత్తిడి తెస్తుండటంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో రోజుకు సుమారు ఇరవై ఐదు లక్షల రూపాయల విలువైన మద్యం అక్రమంగా విక్రయిస్తున్నట్లు సమాచారం. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతోంది.

**నిబంధనలకు విరుద్ధంగా వైన్స్ నిర్వహణ**

ఎక్సైజ్ నిబంధనల ప్రకారం రెండు వైన్స్ దుకాణాలను ఒకే సముదాయంలో లేదా ఒకే గోడౌన్ కింద నిర్వహించకూడదు. కానీ కాటారం మండల కేంద్రంలోని గారేపల్లిలో రెండు వైన్స్ దుకాణాలు ఒకే గోడౌన్ కింద నడుస్తున్నాయి.అలాగే జిల్లాలోని మోరంచపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గూడెం క్రాస్ రోడ్ వద్ద కూడా ఇదే తరహాలో వైన్స్ నడుపుతున్నారు. గారేపల్లి కేంద్రంగా నడుస్తున్న ఈ వైన్స్ దుకాణాలకు కేవలం కూతవేటు దూరంలోనే ఎక్సైజ్ ఉప కేంద్రం కార్యాలయం ఉన్నప్పటికీ, అధికారులు దీనిని పట్టించుకోకపోవడం గమనార్హం.

**గాల్లోకి నిబంధనలు.. నిమ్మకు నీరెత్తినట్లు ఎక్సైజ్ శాఖ?**

ప్రభుత్వం నిర్దేశించిన వేళల కంటే ముందే దుకాణాలు తెరవడం, రాత్రి సమయం దాటిన తర్వాత కూడా వెనుక తలుపుల ద్వారా విక్రయాలు జరపడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. మద్యం తాగే స్థలాలుగా కేటాయించిన రూములు ఇప్పుడు అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారుతున్నాయని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇంత బహిరంగంగా సిండికేట్ నడుస్తున్నా, బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు సాగుతున్నా ఎక్సైజ్, పోలీస్ అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. నెలవారీ మామూళ్ల పంపిణీ సక్రమంగా జరుగుతుండటం వల్లే అధికారులు తనిఖీల పేరిట నామమాత్రపు చర్యలు తీసుకుని చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు వాపోతున్నారు.

**తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజల డిమాండ్**

కాటారం సర్కిల్‌లో సాగుతున్న ఈ అక్రమ మద్యం దందాకు, 'కృష్ణ' లీలలకు అడ్డుకట్ట వేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అధిక ధరలకు విక్రయిస్తున్న వైన్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి, ప్రత్యేక బృందాలతో క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపడితేనే ఈ సిండికేట్ గుట్టు రట్టవుతుందని, సామాన్యుల జేబులకు చిల్లులు పడకుండా ఉంటుందని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అవినీతి గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు...

**కూడా వేలంపై దుష్ప్రచారం మానుకోండి.. ఆధారాలు ఉంటే బయటపెట్టండి...**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...**



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** కూడా భూముల వేలంలో అవినీతి జరిగిందంటూ మాజీ ఎమ్మెల్యే, మాజీ కూడా చైర్మన్ హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూడా భూముల వేలం పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్వహించామని, వేలంలో పాల్గొనే అవకాశం అందరికీ కల్పించామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వేలంలో పాల్గొనకుండా ఇప్పుడు అవినీతి జరిగిందని అబద్ధాలు ప్రచారం చేయడం రాజకీయంగా మనుగడ కోసం చేస్తున్న చవకబారు ప్రయత్నమని అన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే గతంలో జరిగిన భూ కేటాయింపులు, జీఓల దుర్వినియోగం, ప్రభుత్వ భూముల వ్యవహారాలపై సమగ్ర విచారణకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. నా మీద ఒక్క రూపాయి అవినీతిని ఆధారాలతో నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటాను. కానీ మీ పదేళ్ల పాలనలో జరిగిన వందల అక్రమాలను ప్రజల ముందు పెట్టే ధైర్యం మాకు ఉందని స్పష్టం చేశారు.

వరంగల్‌కు విమానాశ్రయం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, కోచ్ ఫ్యాక్టరీ, మౌలిక వసతుల అభివృద్ధి వంటి కీలక ప్రాజెక్టులు అమలు అవుతున్నాయని, ప్రజలు అభివృద్ధిని చూస్తున్నారని తెలిపారు. అందుకే ప్రజల్లో ఆదరణ కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు ప్రతిరోజూ దుష్ప్రచారాలను ఆయుధంగా చేసుకుని రాజకీయ మనుగడ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలే తీర్పు చెబుతారు. మీ పదేళ్ల పాలనకు, మా మూడేళ్ల పాలనకు మధ్య తేడా ఏమిటో వరంగల్ ప్రజలకు స్పష్టంగా తెలుసు. అబద్ధాలతో కాదు... అభివృద్ధితోనే ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటాం అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు**



**పెద్దవంగర, అక్షిత బ్యూరో:** పెద్దవంగర మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ పెద్దవంగర మండల మాజీ అధ్యక్షుడు దంతాలపల్లి ఉపేందర్ ఆధ్వర్యంలో, చిలుక సిద్దు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు జలగం శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ, మాదిగలకు సామాజిక న్యాయం సాధించేందుకు ఏర్పడిన ఉద్యమమే ఎమ్మార్పీఎస్ అని పేర్కొన్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతూ అనేక విజయాలు సాధించారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, చిన్నారులకు గుండె శస్త్రచికిత్సల సౌకర్యం, వికలాంగుల పెన్షన్ వంటి పథకాల సాధనలో ఆయన పోరాటాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతి కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు చేపట్టి అలుపెరుగని ఉద్యమ నాయకుడిగా ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జలగం జంపయ్య, జలగం మహేందర్, జలగం మల్లేష్, చింతల ఐలయ్య, చిలుక శ్రీహరి, మచ్చ అజయ్, చెడుపాక యాకస్వామి, ఎర్ర రమేష్, ఎర్ర సందీప్, చుంచు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య సూత్రాలపై అవగాహన సదస్సు

**రిషారియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు**

**అవగాహన కల్పించిన రియా మౌర్య**



**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి:** ప్రజలు ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ సంపూర్ణ ఆరోగ్యం తో జీవనం సాగించాలని రియా మౌర్య అన్నారు. హైదరాబాద్ లోని దోమలగూడ లో రిషారియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సు లో అక్కడి ప్రజలకి ప్రజల ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. అక్కడ మురికి కాలువలు ఎక్కువ ఉంది, దోమల బెడద ఎక్కువగా ఉంటుందని, వాటి వల్ల రానున్న రోజుల్లో వర్షాల కారణంగా మురికి నీ లేకుండా చేసుకోవాలని, ఇళ్ల చుట్టూ పక్కల ప్రదేశాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆరోగ్యమే మహా భాగ్యం అనే నినాదం తో అందరూ ముందుకు సాగుతూ, ఆరోగ్యం పట్ల ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకూడదని, ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆరోగ్యం పట్ల ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే వైద్యలను సంప్రదించాలని, రానున్న కాలంలో రిషారియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికల్ కాంపు లు ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## సామాజిక సేవకు రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా గంజికుంట్ల వెంకన్నకు సత్కారం

**సీసీ కెమెరాలు ఉచిత ఇంటర్నెట్ సేవలకు గుర్తింపు**

**ఖమ్మం కమిషనరేట్‌లో మెమెంటో ప్రదానం**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ప్రజావేదిక ఎడిటర్ గంజిగుంట్ల వెంకన్నను మంగళవారం ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌లో రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ మెమెంటోతో సత్కరించారు. గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు గుర్తింపుగా ఈ సన్మానం నిర్వహించారు. చెన్నారం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు భారీ విరాళం అందించడంతో పాటు చెన్నారం గ్రామ పంచాయతీతో పాటు కొత్తూరు మంద్రాజూపల్లి తదితర గ్రామ పంచాయతీలకు ఉచితంగా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించిన సేవలను గుర్తిస్తూ ఈ సత్కారం చేసినట్లు గంజిగుంట్ల వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ పోలీసు శాఖ పిలుపునకు స్పందించి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో ముందుండి సేవలందించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రెండు కీలక శాసనసభ కమిటీల్లో సభ్యుడిగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** తెలంగాణ శాసనసభ 2026--27 సంవత్సరానికి ప్రకటించిన కమిటీల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఒకేసారి రెండు కీలక శాసనసభ కమిటీలకు సభ్యులుగా నియమితులవడం గర్వకారణం. తెలంగాణ శాసనసభ విడుదల చేసిన అధికారిక బులెటిన్ ప్రకారం, తూడి మేఘారెడ్డి మైనారిటీల సంక్షేమ కమిటీ సభ్యునిగా, అలాగే రూల్స్ కమిటీ సభ్యునిగా నియమితులయ్యారు. మైనారిటీల సంక్షేమ కమిటీ అధ్యక్షుడిగా లక్ష్మీ కాంతారావు, సభ్యులు గా మేఘారెడ్డి రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం, విద్య, ఉపాధి, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించి ప్రభుత్వానికి సూచనలు చేసే బాధ్యతలను నిర్వర్తించనున్నారు. అదేవిధంగా, రూల్స్ కమిటీ అధ్యక్షులుగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభ్యుడిగా శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నిర్వహణ నియమాలు, విధివిధానాల రూపకల్పన, సవరణలు, సభ నిర్వహణను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే అంశాలపై తన సూచనలు అందించనున్నారు. ఒకేసారి రెండు కీలక కమిటీల్లో సభ్యత్వం లభించడం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి రాష్ట్ర నాయకత్వం ఉంచిన విశ్వాసానికి నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, శాసనసభ స్పీకర్ కి , పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా శాసనసభ కమిటీల్లో చురుకుగా పనిచేసి, రాష్ట్ర అభివృద్ధితో పాటు వనపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావిస్తూ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తానని ఆయన తెలిపారు.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి

**బాచారం గ్రామంలో కొనసాగుతున్న డిజిటలైజేషన్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**





**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలం బాచారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఓటర్ల నుంచి ఫారాల స్వీకరణ, వాటి పరిశీలన, ఆన్‌లైన్ డిజిటలైజేషన్, డేటా నమోదు తదితర అంశాలను నిశితంగా పరిశీలించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...., భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. గ్రామంలోని ఓటర్ల జాబితా ప్రకారం ప్రతి అర్హ ఓటరికి ఎన్యుమరేషన్ ఫారాలు తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని, పంపిణీ చేసిన ఫారాలను నిర్ణీత గడువులోగా తిరిగి సేకరించి వాటిలో పొందుపరిచిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం డిజిటలైజేషన్ చేయాలని ఆదేశించారు.

ఓటర్లు సమర్పించిన ప్రతి ఫారంలోని వివరాలను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, పేర్లు, చిరునామాలు, వయస్సు, కుటుంబ వివరాలు, గుర్తింపు పత్రాలకు సంబంధించిన సమాచారం వంటి అంశాల్లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఖచ్చితత్వంతో పని చేయాలని సూచించారు. ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, అవసరమైన ఆధారాలను ధృవీకరించిన తరువాతే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు.

గ్రామంలోని ప్రతి ఓటరికి సంబంధించిన డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టం చేసిన కలెక్టర్, ఎవరూ ఈ ప్రక్రియకు దూరం కాకుండా గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించాలని, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేదలు, దూర ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ప్రత్యేక సహకారం అందించి వారి ఫారాలను సకాలంలో స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల శిథిల వ్యవస్థలో ఉందని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, జిల్లా కలెక్టర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, అధికారులను ఆదేశించారు. భవన ఫిట్నెస్సు పరిశీలించి మరమ్మత్తులు చేయాల్సి వస్తే మరమ్మత్తులు చేయాలని, లేని పక్షంలో నూతన భవనానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, తాహసిల్దార్ శ్రీనివాసులు, బాచారం గ్రామ సర్పంచ్ నిర్మల, సంబంధిత శాఖల అధికారులు, బి ఎల్ ఓ, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## టిజిఎస్ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ నిర్మాణ మహాసభ

**ముఖ్య అతిథిగా హాజరైన డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**




**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో టిజిఎస్ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ నిర్మాణ మహాసభ జరిగింది. టిజిఎస్ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచన మేరకు ఈ సమావేశానికి డిసిసి కార్యాలయంలో అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, సభను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ మహాసభకు తనను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు చేసిన కృషి ఎనలేనిదని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కొనియాడారు. మనమందరం మిత్రపక్షాలమేనని గుర్తు చేస్తూ, ఆర్టీసీ సిబ్బందికి ఏ అవసరం వచ్చినా, ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి సంపూర్ణంగా సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. గత మేడారం జాతర సందర్భంగా విధుల్లో ఉన్న ఆర్టీసీ సిబ్బందికి తమ 'ఇనగాల చారిటబుల్ ట్రస్ట్' ద్వారా భోజన సౌకర్యం కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

కార్మికుల సమస్యల గురించి పూర్తి అవగాహన ఉందని వివరించారు. అందుకే సిద్ధాంతాలకు కట్టుబడి మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల కోసం పనిచేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని, సమాజంలో అందరికీ న్యాయం జరగాలన్నా, హక్కులు కాపాడబడాలన్నా అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన గుర్తుచేశారు.

ప్రభుత్వ నిర్ణయాలు, కార్మికుల కష్టపడే తత్వం వల్ల ప్రస్తుతం టిజిఎస్ఆర్టిసి లాభాల బాటలో పయనించడం పట్ల ఆయన తీవ్ర సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో టిజిఎస్ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ ముఖ్య నాయకులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బేతోలు గ్రామంలో 11 కేవీ విద్యుత్ లైన్ తొలగించాలి

**ఎస్పీడీసీఎల్ కార్యాలయం ముందు గ్రామస్తుల ధర్నా**




**మహబూబాబాద్, అక్షిత బ్యూరో:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు బేతోలు గ్రామ బీసీ కాలనీలో ఇండ్లపై నుంచి వెళ్తున్న 11 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్‌ను వెంటనే తొలగించి, గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు విద్యుత్ ఎస్పీడీసీఎల్ జిల్లా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సీనియర్ అకౌంటెంట్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, పట్టణ అధ్యక్షుడు గద్దపాటి సంతోష్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు బీసీ కాలనీలో 11 కేవీ విద్యుత్ వైరు తెగి ఇండ్ల మధ్య పడటంతో భారీ ప్రమాదం తృటిలో తప్పిందన్నారు. టీవీలు, ఫ్యాన్లు దెబ్బతిన్నాయని, ప్రాణనష్టం జరగకపోవడం అదృష్టమని పేర్కొన్నారు. కాలనీలో పలు ఇళ్లపై నుంచి హైటెన్షన్ విద్యుత్ లైన్ వెళ్లడం వల్ల ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు నిరంతరం భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా ముందస్తు చర్యలు తీసుకుని హైటెన్షన్ లైన్‌ను వెంటనే తొలగించి ప్రజలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. షేక్ ఖాదర్ బాబా మాట్లాడుతూ బేతోలు గ్రామానికి ప్రస్తుతం మొగిలిచర్ల--జగ్గయ్యతండా ఫీడర్ నుంచి విద్యుత్ సరఫరా జరుగుతోందని, రోజూ రెండు నుంచి నాలుగు గంటలపాటు తరచూ విద్యుత్ కోతలు ఉండటంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మహబూబాబాద్ టౌన్ నుంచి బేతోలు 6వ వార్డుకు ప్రత్యక్ష విద్యుత్ సరఫరా ఏర్పాటు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జినుక ఎల్లయ్య, షేక్ యాకూబ్, గడ్డం షేక్ జావిద్, గుండపల్లి వెంకటేష్, షేక్ ఇమ్రాన్, గడ్డం చెన్నయ్య, షేక్ సోహెల్, ఎర్రం వరుణ్, షేక్ హిమాయతుల్లా, దూదికట్ల దేవమ్మ, ఆడేపు ఉమా, సకినం రత్న, గుండపల్లి లచ్చుమ్మ, షేక్ మీనా, గుండపల్లి కవిత, షేక్ జానీబీ తదితరులు పాల్గొన్నారు.